

కేతకి ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం దృశ్యం

## కేతకి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి

**ఝరాసంగం, నవంబరు 27, ప్రభాతవార్త:** ఝరాసం గంలో ని కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించు కుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగిం ది. సాయంత్రం గంగా హారతి, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఇఓ శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు బసవయ్యస్వామి, శివ ప్రసాద్ స్వామి, హరికిషన్ జ్యోషి, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, రమేష్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మల్లన్న సన్నిధిలో ఘనంగా కార్తిక దీపోత్సవం

**కొమురవెల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లి కార్జున స్వామి దేవాలయంలో సోమవా రం కార్తికమాసం సందర్భంగా దేవా లయంలో కార్తిక దీపోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఆలయ ఈవో బాలాజీ, ఏఈవో అంజయ్య, అలయ ప్రధాన అర్చ కులు మల్లి కార్జున్, సహనాచారి మల్లేశం, అలయ అర్చక బృందం, వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.



మల్లన్న దేవాలయంలో కార్తీక దిపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



విలేకరులలో మాట్లాడుతున్న అనిల్ కుర్మాచలం

## వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే సతీష్‌కుమారే

### ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ అనిల్ కూర్మాచలం

**హుస్నాబాద్, నవంబరు27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్‌కుమార్ భారీ మెజారిటీతో గెలువబోతున్నారని బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం వ్యవ స్థాపక అధ్యక్షులు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ కూర్మాచలం అనిల్ అన్నారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూకే ఎన్ఆర్ఐ విభాగం ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సిఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధులు రాసారపు సతీష్ కుమార్, ఇసంపల్లి రమేష్, మధుయాదవ్, లక్ష్మారెడ్డి, రాజ్‌కుమార్, ప్రవీణ్, గణేష్ పాల్గొన్నారు.

### ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు : మాజీ సర్పంచ్

**హుస్నాబాద్(కోహెడ), నవంబరు27, ప్రభాతవార్త :** వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవ్దని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పిల్లి రాజయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు గోపగోని సుభాష్‌గౌడ్‌లు అన్నారు. సముద్రాలలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## సిద్దిపేట ప్రజల ప్రేమను ఎన్ని జన్మలెత్తిన మరిచిపోలేం

### మంత్రి హరీష్‌రావుకు సతీమణి శ్రీనిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సతీమణి శ్రీనిత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట ప్రజల ప్రేమను ఎన్ని జన్మలెత్తిన మరిచిపోలేమని..కుటుంబ సభ్యులకంటే మంత్రి హరీష్ రావుకు సిద్దిపేట ప్రజలపైనే ధ్యాస ఎక్కువగా ఉంటుందని ఆయన సతీమణి శ్రీనిత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో, నారాయణరావుపేట మండలంలో అమె సోమవారం విస్తృత్తంగా పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట ప్రజలు నమ్మకానికి ఆత్మీయ ప్రేమ ఉన్న వారు అని హరీష్‌రావు ఎప్పుడు చెబుతుంటారని తెలిపారు. ప్రేమ, అభిమానంతో ఈనెల 30 జరిగే పోలింగ్ కారు గుర్తుకు ఓటి వేసి మంత్రి హరీష్‌రావు లక్ష 50 వేల మెజార్టీని అందించాలన్నారు. ఆమె వెంట సిద్దిపేట ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ వినోద్‌గౌడ్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకతోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది



సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

**మిరుదొడ్డి, నవంబర్ 27, ప్రభాతవార్త:** ప్రశ్నించే గొంతుకతోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రఘునందన్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో అయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీలో నియోజకవర్గం లోని సమస్యలపై మాట్లాడడంతోనే రోడ్ల అభివృద్ధితో పాటు వంద పడకల అసుపత్రి నిర్మాణం జరిగిందన్నారు. సర్కారు మెడలువొంచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. గత పదేండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ఎన్నికల్లో సర్కారుకు గుణపాఠం చెప్పాలన్నారు. పార్టీ నాయకులు దేవరాజు, శ్రీనివాస్, బిక్షపతి, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, నవీన్‌రావు పాల్గొన్నారు.

## బల్క్ మెసేజ్‌ల నిషేధం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, నవంబర్27 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళి అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28-11-2023 సాయంత్రం 5 గంటల నుంచి 30-11-2023 సాయంత్రం 5 గంటల వరకు బల్క్ మెసేజ్‌లను నిషేధిస్తున్నట్లు సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి రాజకీయ ప్రకటనలు, బల్క్ మెసేజ్‌లు పంపితే 1951 చట్టంలోని 126 సెక్షన్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

## ఎన్నికల కోడ్‌తో పెట్టుకోవద్దు-తిప్పలు తప్పవు

**ఝరాసంగం, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్‌ను విధిగా పాటించాలని, నిబంధనలు ఉల్లగిస్తే తిప్పలు తప్పవని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ నెల 28వ తారీఖు సాయంత్రం 5గంటల నుంచి 30వ తారీఖు వరకు రాష్ట్రంలోని అన్ని వైన్ షాపులను మూసి ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోను, వాటర్ బాటిల్, స్మార్ గడియారాలను అనుమతించరని పేర్కొన్నారు. ఇద్దరు ముగ్గురు కంటే అధికంగా గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక నెల రోజుల్లో 426 కేసులను నమోదు అయ్యాయన్నారు. ఉద్యోగాల్లో చేరాలంటే కేసులు ఉండకూడదని, అందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు తూచాతప్పకుండా పాటించాలని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు.

# వార్ వన్ సైడ్ కానుందా..?

### హుస్నాబాద్‌లో దూసుకెళ్తున్న కారు
### తంటాలు పడుతున్న చేయి
### కుల సమీకరణాలపైనే కాంగ్రెస్ ఆధారం

**హుస్నాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని సెంటిమెంట్ లక్ష్మి నియోజకవర్గంగా పేరుగాంచిన హుస్నాబాద్ నియోజకవర్గంలో ఓట్ల సేద్యం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రధానంగా కులసమీకరణాలపై ప్రధాన పార్టీలు ఆశలు పెంచుకుని సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారపక్షమైన బిఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఎలాగైనా మట్టికరిపించాలని దృష్టితో తమ సోపతిగాళ్ళ (సిపిఐ) ఓటుబ్యాంక్‌తో పాటు రాష్ట్రంలో చిరునామా లేకుండా పోయిన అప్పటి తెలుగుదేశం పార్టీ ఓట్లతో పాటు తమ సామాజికవర్గంలో ఓట్లను కొల్లగొట్టాలని కాంగ్రెస్ పార్టీ తంటాలు పడుతోంది. ఈ అంశాలన్నింటిపై నిశితంగా పరిశీలిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ పోరు రసవత్తరంగా సాగుతూ వార్ వన్‌సైడ్‌గా మారుతుందని స్పష్టంగా అవగతమవుతోంది. గత కొన్ని ఏళ్ళ క్రితం ఎర్రజెండాకోటగా పేరుగాంచిన సిపిఐ ఓట్లను ఉన్న వారి కొన్ని ఓట్లయినా వారివి కొల్లగొట్టాలని యోచనతో వలలో వేసుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తమ సామాజికవర్గానికి చెందిన గీతకార్మికుల ఓట్లను తమ ఖాతాలోనే పడేలా వ్యూహరచన చేసునతండగా ఇందుకు అధికార పార్టీ అయిన బిఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్ పక్కా వ్యూహంతో వారి కులసమీకరణాలను దెబ్బతీస్తు కారును స్పీడ్‌గానే దూసుకెళ్ళేలా పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారు. ఇక ఓటుకు నోట్ల కేసులో ఆనాడు అడ్డంగా దొరికిపోయిన తెలుగుదేశం పార్టీ నేత రేవంత్‌రెడ్డి తీరును చూపిస్తూ ఆ ఓట్లకు కూడా గండిపొట్టేందుకు య త్నాలు చేస్తున్నారు. దీంతో పాటు తమ సామాజికవర్గానికి చెందిన గీతకార్మికుల ఓట్లు సైతం కాంగ్రెస్ ఖాతాలో చేర కుండా ఇంతకాలం బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచిన వారితో హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల వారిగా సమావేశాలే ఏర్పాటు చేసి కాంగ్రెస్‌పార్టీ తీరును ఖండిం చేలా ప్రకటనలు చేసేలా పావులు కదుపుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి కులసమీకరణాల ఓట్లకు సైతం గండి పడే ప్రమాదం ఉందని పరిశీలకు భావిస్తున్నారు. ఇదే కాకుండా ఇంతకాలం కాంగ్రెస్‌పార్టీలోనే కొనసాగి చివరకు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకుని టికెట్‌ను తెచ్చుకున్న బొమ్మ శ్రీరాం చక్రవర్తి సైతం కాంగ్రెస్ ఓటు బ్యాంకును చల్చనున్నట్లు మేధావులు చెప్పుకుంటున్నారు. ఈ విషయంలో ఒక ప్రణాళిక ప్రకారం బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థి ప్రచారంపై అంచనాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అలాగే కొంతమంది స్వతంత్ర అభ్యర్థులు సైతం కులానికి చెందిన వారు కూడా ఉండటం వారు కూడా కొన్ని ఓట్లకు గండికొడుతారని ప్రచారం సాగుతోంది. ఇంకా బిఆర్ఎస్ పార్టీకి కలిసివచ్చే అంశం మరోటుందని చెప్పకతప్పదు. ప్రధానం గా రైతాంగానికి పెట్టుబడిసాయం కింద ఇచ్చే రైతుబంధు పథకం డబ్బులను వేయవద్దంటూ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో రైతాంగంలో కూడా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతూ వారి ఓట్లు కూడా పడవని రైతాంగం చెప్పుకుంటోంది. ఈ నేపథ్యంలో హుస్నాబాద్‌లో అధికంగా ఓటు బ్యాంక్ కలిగిన బిఆర్ఎస్ పార్టీ సునాయాసంగా ఈ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్‌కు కానుకగా ఇస్తూ 'వార్‌వన్‌సైడ్'గా నిరూపిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తదితరులు

## పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అధికారులను అదేశించారు. సోమవారం హైదారాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సిద్దిపేట రిటర్నింగ్ అధికారి రమేష్‌బాబు, ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డీటీ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, పంపిణీ, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లపై అయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయం నియోజకవర్గాలలో 28న సాయంత్రం 4 గంటలకు ముగిస్తుందని అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణకు, పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌కు ఈవిఎం యంత్రాల తరలింపెఉ కోసం అవసరమైన వాహ నాలను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మాక్ పోల్ నిర్వహించాలన్నారు. పోలింగ్ సజావుగా సరిగే విధంగా విధులు నిర్వహించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.



లింగాయత్ సమాజ్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## బిఆర్ఎస్ హయాంలోనే బసవేశ్వరుడికి గుర్తింపు

### ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు

**జహీరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయాంలోనే విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడికి గుర్తింపు ఇవ్వడం జరిగిందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ గార్డెన్‌లో వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడి విగ్రహాన్ని హైద్రాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై సిఎం కెసిఆర్ ఏర్పాటు చేయించినట్లు గుర్తు చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బసవేశ్వర భవనం కొరకు స్థలాన్ని కేటాయించాలమన్నారు. మరో మారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే నిధులు కేటాయించి భవనాన్ని నిర్మిస్తామన్నారు. జహీరాబాద్ పట్టణంలో బసవేశ్వర భవనాన్ని నిర్మిచడం జరిగిందన్నారు. మండలంలోని హుగ్గెల్లి చౌరస్తాలో బసవేశ్వర విగ్రహ స్థాపన కొరకు చర్యలు తీసుకోవడమే కాకుండా వ్యక్తిగతంగా తాను 5 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. బసవేశ్వరుడి బోధనలు, సూక్తులు తననెంతగానో ప్రభావితం చేయాయని మంత్రి హరీష్‌రావు అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మా ణిక్‌రావు, ఎంపి బిబి పాటిల్, టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాం త్ పాటిల్, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, జడ్పీటిసి సభ్యులు మోహా న్‌రెడ్డి, లింగాయత్ సమాజన నాయకులు శేఖర్, రాజశేఖర్ శెట్కార్, శంకర్ పాటిల్, రేకుల్గి సుభాష్, సిద్దేశ్వర్, లింగాయత్ బాధ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## సిఎం కెసిఆర్ సభకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలి : పోలీస్ కమిషనర్ శ్వేత



సభ స్థలం మ్యాప్‌ను పరిశీలిస్తున్న సిపి శ్వేత

**గజ్వేల్, నవంబర్ 27 (ప్రభాతవార్త):** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఈనెల 28వ తేదీ మంగళవారం గజ్వేల్‌కు రానున్న సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక కోల అభిరాం ఫంక్షన్‌హాల్‌లో పోలీసు అధికారులతో సిఎం కెసిఆర్ సమావేశం గురించి దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సభకు వచ్చే ప్రజాప్రతినిధులు విధినిర్వహణలో ఉండే పోలీసుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. వాహనాలు పార్కింగ్ ప్రదేశంలోనే పార్క్ చేయాలని, రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్క్ చేయవద్దని తెలిపారు. అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో 6 సెక్టార్లుగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

#### పార్కింగ్ స్థలాలు...

తూప్రాన్, మనోహరాబాద్, బేగంపేట, నాచారం, గజ్వేల్ మండలానికి చెందిన తదితర గ్రామాల నుండి వచ్చే వాహనదారులను గజ్వేల్ ఐటీసీ బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి. జగదేవ్‌పూర్, కుకునూర్‌పల్లి, కొండపాక మండలాలు, గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి, అక్కారం, కొడకండ్ల, రిమ్మనగూడ తదితర గ్రామాల వారు సాయిబాబా గుడి పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసుకోవాలి. అలాగే ములుగు, గౌరారం, మర్కుక్ మండలాలకు చెందిన వారు దొంతుల ప్రసాద్ ఫంక్షన్‌హాల్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసుకోవాలి. సంగాపూర్ రింగ్‌రోడ్డు వద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

#### ట్రాఫిక్ డైవర్షన్, ట్రాఫిక్ మళ్ళించిన ప్రదేశాలు

ములుగు, గౌరారం, మర్కుక్ మండలాల నుంచి వచ్చే వాహనదారులు ప్రజ్ఞాపూర్ ఔటర్ రింగ్‌రోడ్డు మీదుగా ముట్రాజ్‌పల్లి, సంగాపూర్ రింగ్ రోడ్డు ద్వారా దొంతుల ప్రసాద్ ఫంక్షన్‌హాల్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసుకొని సభాస్థలానికి రావాలన్నారు. తూప్రాన్, మనోహరాబాద్ రోడ్డు వైపు నుండి వచ్చే వాహనదారులు ఇందిరాపార్కు సంగాపూర్ కమాన్ మీదుగా వచ్చి ఐటిసి బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసుకొని మీటింగ్ ప్రదేశానికి చేరుకోవాలి. జగదేవ్‌పూర్, కొండపాక, కుకునూర్‌పల్లి, గజ్వేల్ మండలానికి చెందిన వారు ప్రజ్ఞాపూర్, గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం మీదుగా పోలీస్‌స్టేషన్ రోడ్డు నుండి సాయిబాబా గుడి వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేసుకొని మీటింగ్ ప్రదేశానికి చేరుకోవాలన్నారు. సిఎం కెసిఆర్ సమావేశం సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు కల్పించనున్నట్లు తెలిపారు. అడిషనల్ డిసిపి అందె శ్రీనివాస్‌రావు, ఏసిపిలు రమేష్, సతీష్, సురేందర్‌రెడ్డి, రవీందర్ రాజు, ప్రసన్నకుమార్, శ్రీనివాస్, సీఐలు జాన్‌రెడ్డి, జానకిరాంరెడ్డి, రంగకృష్ణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడుతున్న కేసీఆర్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోతాం!

### ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం
### పరణితితో ఓటు వేయాలి : సిఎం కేసిఆర్

**జోగిపేట, నవంబర్27, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోతామని, ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, అలాంటి ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎవరికిపడితే వారికి ఓటువేస్తే ఆగమైపోతామని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలను హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జోగిపేటలో సోమవారం ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాదసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఏనాడూ పట్టింకోని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అసంబద్ధ హామీలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతుబంధు విషయంలోనూ వారు అసమంజసంగా వ్యవహరిస్తున్నారని, ఎలక్షన్ కమిషన్‌కు మరోసారి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయటంతోనే మళ్లీ రైతుబంధు డబ్బులను రైతు ఖాతాల్లో వేయకుండా ఆపివేశారని, ఇది కేవలం తాత్కాలికమేనని, మరో వారం రోజుల తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని, అపుడు ఎకారాకు 16వేల రూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తామని పేర్కొన్నారు. కేసిఆర్ బ్రతికున్నంత వరకూ రైతుబంధుకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. రైతుబంధు విషయంలో కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని, రైతులపట్ల వారికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒక్క రైతుబంధు ఆపినంతమాత్రాన బిఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరని, బిఆర్ఎస్ అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలు తమకు అండగా నిలు స్తాయని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజలు పరిణితితో ఆలోచించాలని, తాము ఓటువేసే అభ్యర్థి గుణగణాలు, ఆ అభ్యర్థి ఏపార్టీకి చెందినవాడు, ఆ పార్టీ చరిత్రను తెలు సుకొని ఓటు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యులు బి.బి.పా టిల్, మంత్రి హరీష్‌రావు, జిల్లా పరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మెన్ మఠం బిక్షపతి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ పి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

**మెదక్ అర్బన్, నవంబర్27 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్‌కు 48 గంటల ముందు రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ సంక్షిప్త సందేశాలు ఎస్ఎంఎస్, సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ సందేశాలు పంపే వారిపై, అలాగే దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమాలు, ఎన్నికల కమీషన్ జారీ చేసిన నియమ నిబంధనలను ఉల్లంఘించే విధంగా పోలింగ్‌కు 48 గంటల ముందు ఎన్నికల ప్రక్రియను దెబ్బతీసే విధంగా ఎవరైనా రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ ఎస్ఎంఎస్‌లు, సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ద్వారా అభ్యంతరకరమైన సందేశాలు ప్రసారం చేసే వారిపై జిల్లాలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ ఎస్ఎంఎస్‌లు, సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ద్వారా అభ్యంతరకరమైన పోస్టులు పెట్టే వారి వివరాలను వెంటనే జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ ల్యాండ్ నెంబర్ 08452223533, మొబైల్ నెంబర్ 8712657888 కు కాల్ ద్వారా కానీ, వాట్సాప్ ద్వారా కానీ సమాచారం అందించాలన్నారు. అలాగే పోలింగ్‌కు 48 గంటల ముందు ఎవరు కూడా ఎలాంటి రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపకూడదన్నారు. అలా పంపిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమాల ప్రకారం ఐపీసీ, ఆర్‌పీ ఆక్ట్ సెక్షన్ 126 ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## కేతకి ఆలయంలో మంత్రి హరీష్‌రావు పూజలు

**ఝరాసంగం, నవంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దర్శించుకున్నారు. ఆలయానికి ఎంపి బిబి పాటిల్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తదితర నాయకులతో కలిసి ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మంత్రి హరీష్‌రావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



కేతకి ఆలయంలో ఎంపితో కలిసి పూజలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు

## సర్వేలకు అంతు చిక్కని ఓటర్ల నాడి

### -తలలు పట్టుకుంటున్న వివిధ పార్టీల నేతలు
### -మండల నాయకుల వల్లే బిఆర్ఎస్‌కు నష్టం
### -అసంతృప్తితో బిజెపి కార్యకర్తలు

**జగదేవ్‌పూర్, నవంబర్ 27 (ప్రభాతవార్త):** ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోని ఓటర్ల నాడి తెలుసుకోవడం ఎవరికి అంతుచిక్కడంలేదు. ఏ పార్టీ నాయకులు గ్రామాల్లో ప్రచారానికి వెళ్ళినా వారికి పెద్దఎత్తున ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో ప్రజలు ఎటువైపు ఉన్నా రనేది నాయకుల్లో ఉత్కంఠ రేపుతుంది. దీనికి కారణం ఏమిటని కొంత మంది ప్రజలను ప్రశ్నించగా పైసల ప్రభావంతోనే ప్రజలను అన్ని పార్టీల వారు ఆకట్టుకుంటున్నారని, నోట్లతో ప్రజలను కదిలించవచ్చేమో కానీ ఓట్లు కొనే పరిస్థితి కనబడడంలేదని ప్రజలు బహి రంగంగానే చెబుతున్నారు.

#### బిఆర్ఎస్ నేతలతోనే పార్టీకి నష్టం

అధికార పార్టీకి గ్రామాల్లో బలమైన కార్యకర్తలు ఉన్నప్పటికీ మండలకేంద్రంలోని కొందరు నేతలు తమ స్వంత ప్రయోజనాలను ఆశిస్తూ ప్రచారం నిర్వహిస్తుండడంతో ఓటర్లు నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు ఏ పార్టీ నాయకులు వెళ్ళినా తమ పార్టీకే ఓటు వేస్తామని చెప్తూ నాయకులకు ఓటర్లు చుక్కలు చూపిస్తున్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు సైతం ఓట్లు వచ్చినప్పుడే కార్యకర్తలు గుర్తు వస్తారని, ఉద్యమంలో పనిచేసిన కార్యకర్తలను బిఆర్ఎస్ నాయకులు కానడంలేదని, వారు సైలెంట్ ఓటు వేయడం కోసం ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే బిజెపి పార్టీ నాయకుల్లో సమన్వయ లోపం ఉంది. ఈ పార్టీలో ఓ సామాజిక వర్గం బిజెపికి మద్దతుగా ఉన్నప్పటికీ ఈ అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోవడంలేదని ప్రజలు అంటున్నారు.

#### ఓట్లు ఎవరికి వేయాలనేది ఓటర్లు ఎప్పుడో ఫిక్స్ అయ్యారు

ప్రస్తుత రాజకీయంలో ప్రజలు నాయకులకంటే చైతన్యం అయ్యారనే చెప్పొచ్చు. ఎందుకంటే గ్రామాల్లో ఓటర్లు ఏ పార్టీ నాయకులు వచ్చినా కాదనడంలేదు, అన్ని పార్టీలు తమవే అన్నట్లు వ్యవహరిస్తుండడంతో నాయకులకు ప్రజలు ఓట్లు ఎటు వేస్తారనేది తేల్చుకోలేక తలలు పట్టుకుంటున్నారు. కానీ ప్రజలు మాత్రం ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎవరెవరు పోటీలో ఉన్నారో తెలుసుకున్నప్పుడే ఓటు ఎవరికి వేయాలనేది ఫిక్స్ అయినట్లుగా చెప్పొచ్చు. కాంగ్రెస్ పార్టీ సైతం గ్రామాల్లో చాప కింద నీరులా పాకుతుంది. ఏదిఏమైనా మండలంలో బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్యే పోటీ ఉన్నట్లు ప్రజలు అనుకుంటున్నారు.

## అనుమతులు లేకుండా ప్రచార ప్రకటనలు ప్రచురించొద్దు

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 27, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్‌కు ముందు చివరి 48 గంటల సైలెన్స్ సమయంలో ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లను ప్రసారం చేయడం నిషేదమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ హెచ్చరించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి (ఎంసీఎంసీ) అనుమతులు లేకుండా పోలింగ్ రోజున, పోలింగ్‌కు ముందు రోజు (29 తారీఖున) ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదన్నారు. 29, 30వ తారీఖులలో ప్రింట్ మీడియాలో ప్రకటనలు ప్రచురించదలచిన వారు విధిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కల్గించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పు దోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ అమనతి ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు పొందాలని కలెక్టర్ శరతన సూచించారు.


కవాతు దృశ్యం

## నిజాంపేటలో కేంద్ర బలగాల కవాతు

**నిజాంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం రామాయంపేట సీఐ లక్ష్మీబాబు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేటలో కేంద్ర బలగాలతో గాంధీ విగ్రహం నుంచి నూతన బస్టాండ్‌వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీబాబు మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి శోభ


మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**వెల్దుర్తి, నవంబర్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఈ ఆలయంలో పుట్టు లింగం ఉండటంతో భక్తులు దర్శించుకొని అనుకున్న పనులు జరుగుతాయనే నమ్మకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు భారీగా చేరుకొని అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అక్కడే ఉన్న ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగిస్తే ఎంతో మోక్షం ఉంటుందనే నమ్మకంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం వేళ పరిసర ప్రాంత మహిళలు పాల్గొని లక్ష దీపారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బొడ్మట్‌పల్లిలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

**టేక్మాల్, నవంబరు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర దేవాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో ఏర్పాటు చేసిన దీపారాధన కార్యక్రమంలో పాలుపంచుకొని దీపారాధన చేశారు. ఓం నమశివాయ అంటూ శివనామాస్మరణతో మారుమ్రోగాయి. పంటలు బాగ పండాలని, ఉరువాడ చల్లంగా ఉండాలని వేడుకున్నారు.

## ఘనంగా సిద్దప్ప వరకవి గురుపూజోత్సవం


సిద్దప్ప చిత్ర పటంతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

**కోహెడ, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండారెడ్డి పల్లిలో తెలంగాణ వేమనగా ప్రసిద్దిగాంచిన సిద్దప్ప వరకవి ఆశ్రమంలో అయన కుమారులు అనంతవరం వీరేశలింగం,మాణిక్యలింగం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సిద్దప్ప చిత్రపటంతో భక్తులు, అభిమానులు, శిష్యులు ఊరేగింపుగా వెళ్లారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో గ్రామంలోని వీధులన్ని మార్మోగాయి. అనంతరం ఆశ్రమంలోగల సరస్వతీ అమ్మవారి వద్ద వేదమంత్రాలతో గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. సిద్దప్ప సమాధి వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. విగ్రహానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిద్దప్ప రాసిన గ్రంథంలోని పద్యాలు పాడుతూ భక్తులు భజనలు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి నిజాబాద్ జిల్లాల భకు_లు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కొక్కుల సురేష్, పాము శ్రీకాంత్, పోలవేని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా సిద్దప్ప వరకవి ఆశ్రమ అభివృద్ధికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అష్టాదశ శక్తిపీఠాల ప్రతిష్ట మహోత్సవం


దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులు

**కొండపాక, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంద నిలయం పక్కన అష్టాదశ శక్తిపీఠాల ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బారత దేశంలో ఎక్కడలేని విధంగా ఉమా రామలిగేశ్వర స్వామి వారితో పాటు అష్టాదశ శక్తిపీఠాలకు సోమవారం తెల్లవారు జామున యంత్ర ప్రతిష్ట, మంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 25వ తేదిన పూజ కార్యక్రమాలను పుష్పగిరి పీఠాధిపతులు శంకర భారతి మహాస్వామి, మదనానంద సరస్వతీ పీఠాధీశ్వరులు మదవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు శివపార్వతుల మండపం పై విగ్రహాలు ధాన్యాధివాసం, పుష్పధివాసం, పొలాధివాసం, శయనించు సేవ ప్రత్యేక దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో దేవాలయ చైర్మన్ కె వి రమణాచారి, దేవాలయ ట్రస్టీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అష్టాధశ శక్తిపీఠాలను, ఉమారామలింగేశ్వర స్వామి, ఉమా పార్వతి అమ్మ వారిని, సుబ్రమణ్య స్వామిని దర్శించుకొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## పాండవుల చెరువును సందర్శించిన కొట్టాల యాదగిరి

**గజ్వేల్, నవంబర్ 27 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పాండవుల చెరువును ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాండవుల చెరువువద్ద పార్కును పరిశీలించడంతోపాటు చేపలు పడుతున్న మత్స్యకారుల వద్దకు వెళ్లి చెరువులో వలవేసి చేపలు పట్టారు. ఆయన వెంట ముదిరాజ్ సంఘం నాయకులు కొట్టమైన నర్సింలు, చందు పాల్గొన్నారు.


చెరువులో చేపలు పడుతున్న ముదిరాజ్ సంఘం రాష్ట్ర నేత కొట్టాల యాదగిరి

# అంగరంగ వైభవంగా రామునిబండ జాతర

### తండోపతండాలుగా తరలివచ్చిన భక్తజనం


ఆలయ ప్రాంగణంలో బారులుతీరిన భక్తులు

**జగదేవ్‌పూర్, నవంబర్ 27 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీకోదండరాముని ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ జాతర ఉత్సవాలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి పెద్దఎత్తున ప్రజలు ఉదయం నుండి బారులుతీరి సీతారాము లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆలయంలోని గుండం ప్రాముఖ్యత**

శ్రీకోదండరామస్వామి ఆలయం దాదాపు 500 సంవత్సరాల పురాతనమైనదని, ఆలయం ముందు ఉన్న గుండం పెద్ద రాతి బండకు రంధ్రం చేసినట్లుగా ఉంటుంది. ఎంతటి కరువు ఉన్నప్పటికీ గుండంలో నీరు ఎప్పుడూ ఉంటుంది. పూర్వకాలం నుండి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఏమైనా చర్మ వ్యాధులు సోకితే ఈ గుండం నీటితో స్నానమాచరిస్తే వెంటనే నయమవుతాయని నానుడి. ఇదిలా ఉండగా ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద కార్తీక పౌర్ణమి రోజున ఆడపడుచులు కార్తీక దీపాలను వెలిగించినట్లయితే వారి మనసులో ఉన్న కోరికలు నెరవేరుతాయని ఇక్కడి ప్రజల నమ్మకం. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గ్రామ సర్పంచ్ దుబ్బాక కుమార్ ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. ఉత్సవాలు మరో రెండు రోజులు కొనసాగుతాయని, భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని తెలిపారు. ఆలయం పునర్నిర్మాణానికి దాతలు సహకారం అందించాలని వారు కోరారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 27, ప్రభాతవార్త :** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సందర్శించారు. ఎన్నికల కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను ఆయన సందర్శించి పరిశీలించారు. సోమ వారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని బోగారంలో ఉన్న హోలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ తో కలిసి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపడుతున్న ఏర్పాట్లను ఆయన సందర్శించి పరిశీలించారు. ఐదు నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినందున గదులను స్వయంత సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ కౌంటింగ్‌కు హాజరయ్యే సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు వేరువేరు మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ నిర్వాహణకు సంబంధించి అవసరమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ భవనం ఆవరణలో గ్రౌండ్ లేవల్ చేయాలని, నియోజవర్గాల వారీగ కౌంటింగ్ ఏజెంట్లు వచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరికి నిర్దేశించిన మార్గాలనూ సూచిస్తూ అవసరమైన చోట్ల సూచికల బ్యానర్లు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ నిర్వాహణ సమయంలో ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని, అందులో సిసి కెమెరాలు, వేగవంతమైన నెట్‌సౌకర్యం, కంప్యూటర్లు, సిటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాల్స్‌ను, స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ పరిశీలించి చేయాల్సి న ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో కారిడా ర్‌లో జరిగే విషయాలు కూడ రికార్డ్ చేసే విధంగ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్ల కోసం, సిబ్బంది కోసం అన్ని ఏర్పాట్లు, సౌకర్యాలు, త్రాగునీరు, బోజనం సౌకర్యం కల్పించాలన్నారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలను సకాలంలో మీడియాకు చేరే విధంగ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండ చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ అన్నారు. వారితో పాటు కలెక్టర్ వెంట ఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ బిసి సెల్

## మండల ప్రధాన కార్యదర్శిగా ఆనందచారి

**పెద్దేముల్, నవంబరు 27, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల కాంగ్రెస్‌పార్టీ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పెద్దేముల్ గ్రామానికి చెందిన ఆనందచారీని నియమించినట్లు మండల బీసీ సెల్ అధ్యక్షుడు బుద్ధారం వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు డీసీసిబి చైర్మెన్, తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్‌రెడ్డి ఆనందచా రీకి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనందచారీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ప్రదానకార్యదర్శి పదవి కట్టబెట్టినందుకు పీసీసీ ప్రదానకార్యదర్శి ధారాసింగ్, జిల్లా కాంగ్రెస్ మహీళా అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిము లు, మండల అధ్యక్షులు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషిచేసి ఎమ్మెల్యేగా మనోహర్‌రెడ్డిని గెలిపించుకుంటామని అన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

**ధారూర్ నవంబరు 27,ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని దోర్నాల గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,సీనియర్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి,వడ్ల నందు ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నా రు. ఈకార్యక్రమంలో వెంకట్ రామ్ రెడ్డి,లాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

**పెద్దేముల్, నవంబరు 27, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసింది కాంగ్రెస్సె నని, సుస్థిర పాల న అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని మంబాపూర్ మత్స్యకార సంఘం అధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్ తెర్పాటి నర్సిములు, నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధి మంగలి పాండు అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ రుణమా ఫి, పింఛన్లు, డబుల్ బెడ్ రూంఇండ్లు, దళిత బంధు, బీసీ బందు తదితర విషయాలలో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బిఆర్ఎస్ పట్ల ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారని అన్నారు. తాండూరులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని దీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో చాపల వెంకటయ్య, తలారి రాములు, ముదిని నర్సిములు, తాడి నరేందర్, ముదిని వెంకటయ్య, మంగలి రాములు, మంగలి నర్సిములు పాల్గొన్నారు.

**పలు తండాలలో :**

బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం ఓంలానాయక్ తాండా, రచ్చకట్టతాండా, జయరాంతాండా తదితర గ్రామాలలో మాజీ సర్పంచ్‌లు శివరాం, బాబుసింగ్, పీఏసిఎస్ డైరెక్టర్ హన్మంతుతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలి

### -సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్‌రెడ్డి

**యాచారం నవంబరు27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చింతపట్లలో సోమ వారం అధిక మెజార్టీ కోసం కృషి చేయాలని వ్యవసాయ సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.పేద ప్రజల కోసం కాంగ్రెస్ అధిష్టానం 6 గ్యారంటీ పథకాలను తీసుకొచ్చిందని గుర్తు చేశారు.గతంలో ఇందిరమ్మ పేరుతో ఊరూరా ఇండ్లు నిర్మించిందని ప్రజలంతా హస్తం గుర్తును మరువద్దని సూచించా రు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని వివరించారు.మళ్లీ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని పేద ప్రజలంతా కోరుకుంటున్నారని పేర్కొన్నారు.పేదలకు ఇండ్లు ,రేషన్ కార్డుల ను ఇవ్వడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలియజేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కేసరి అమృత సాగర్,దొడ్ల గిరి, సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, బొమ్మటి శేఖర్, అజయ్, విజయ్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో సోమవారం శివాలయాలను సందర్శించి పూజలు చేశారు. ఆలయ ప్రాంగ ణంలో కార్తిక దీపోత్సవాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని పోచారం శ్రీ స్పటిక లింగే శ్వరాలయం, అంకుశాపూర్‌లోని శ్రీ స్పటిక లింగేశ్వరాలయం, అవుశాపూర్‌లోని శివాలయం, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచవాని సింగారం తదితర గ్రామాల్లో భక్తులు శివాలయాలను సందర్శించి పూజలు చేశారు. ఆలయంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తుల సందర్శనతో రద్దీగా కనిపించాయి.

## అభివృద్ధి చేయని బిఆర్ఎస్ పార్టీ మనకొద్దు : అనన్య చేతన్

**కోట్‌పల్లి, నవంబరు 27, ప్రభాతవార్త;** వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అలాం టి బీఆర్ఎస్ పార్టీకి మనకొద్దు అని అభివృద్ధి పనులు చేసే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ కూతురు అనన్య చేతన్ అన్నారు. సోమవారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గంచెర్వు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈసం దర్భంగా అమె మాట్లాడుతూ.వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు.ఈ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రసాద్‌కుమార్ భారీ మోజా ర్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

రాష్ట్రంలో వికారాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీసీసెల్ జిల్లా అధ్యక్షు లు శ్రీనివాస్‌ముదిరాజ్, అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకట్‌రాంరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

## జలాల్‌పూర్ యువత కాంగ్రెస్‌కే మద్దతు

**బషీరాబాద్ నవంబరు 27,ప్రభాతవార్త :** జలాల్‌పూర్ యువత మొత్తం కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తుంద ని గ్రామ యువకులు అన్నారు.బషీరాబాద్ మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన ఓటర్లు హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఎన్నికలప్రచారంలో భాగంగా అక్కడికి వెళ్లి గ్రామస్థులతో సమా వేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాగేష్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమ గ్రామం ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మనోహర్ రెడ్డిని గెలిపించుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసు కుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్‌ప్రసాద్,రవి,జై రామ్,శతీష్,శ్రీను,బాలయ్య ఉన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థికి తగిన గుణపాఠం చెప్పాలి

**షాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త :** కుటుంబ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థికి తగిన గుణపా ఠం చెప్పే సమయం ఆసన్నమైందని బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. సోమవారం షాబాద్‌లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....చేవెళ్ల నియోజక వర్గ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. చేవెళ్ల సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి రత్నంను గెలిపించుకుంటే వెంటనే సమస్యలు పరిష్కారించుకోవచ్చునని తెలిపారు.కబ్జాదారులు, క్రిమినల్లను ఈ ఎన్నికల్లో ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుం దామన్నారు. కమలం పువ్వుకు ఓటు వేసి దేశాభివృద్ధిలో పాటు పంచుకుందామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంక ట్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, మండల అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మహే ష్, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, మహేందర్, గోపాల్, మహేష్, క్యామ నారాయణ, విజయ్, సాయి, ఆయా గ్రామాల శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ కమిటీల సభ్యులు ఉన్నారు.

## తాండూరులో దూసుకుపోతున్న కాంగ్రెస్

**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గంలో గెలుపు దిశగా కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి దూసుకుపోతున్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. నియోజకవర్గంలోని వివిద మండలాలలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటిం టికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. గత నాలుగున్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అన్యాయాన్ని ప్రజ లకు వివరిస్తున్నారు. అధికార పార్టీ గుండెల్లో వణుకుపుట్టిస్తున్నారు. ఎలాగైనా తాండూరులో పట్టు నిలుపుకోవడమే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామాల్లోని యువతకు ఆకర్శనగా నిలుస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహి త్‌రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదంటూ, తాండూరు ప్రాంత యువతను చెడు వ్యసనాలకు బానిసలను చేస్తూ..అరాచక పాలన కొనసాగిస్తున్నారని.. తాండూరు ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న పైలెట్ రోహిత్‌రెడ్డిని తరిమికొడదామని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ కోసం పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపుని స్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతి కుంబకోణంలో మునిగిపోయిందని, పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అందించారని ఆరోపించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు ఎంతో మేలు జరుగనుందని తెలిపారు. తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి అరా చక పాలనను ప్రజలే అంతమొందించాలని.. బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు తామని తెలిపారు.

## అధికారంలోకి వస్తాం..ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

**మర్పల్లి నవంబర్ 27 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని పంచలింగాల్ మర్పల్లి మండలకేంద్రలో సోమవారం ప్రసాద్‌కుమార్ ఎన్నిక ప్రచారం నిర్వహించారు పంచలింగాల్ ప్రచారం అనంత్రం పంచలింగాల్ నుండి మర్పల్లి వరకు మారి బైక్ రాలి నిర్వహించారు అనంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందని అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు అవినీతి,అబద్దాల,కల్వ కుంట్ల కుటుంబాన్ని సాగనంపాలని కాం గ్రేస్‌కు ఓటువేసి తెలంగాణ ఇచ్చిన సోనియ గాంధిని ఆశీర్వదించాలని ఆయన కోరారు.కాంగ్రెస్ హాయంలో రైతులకు వ్యవసాయ పరికరాలు సబ్సిడిపై ఇచేదని వాటిని రద్దు చేసి రైతుబందు ఇస్తున్నారని అన్నారుఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు కృష్ణరెడ్డి గ్రందాలయ మాజీ చైర్మెన్ కొండల్‌రెడ్డి,మార్కెట్‌మాజి ఉపా ధ్యక్షులు రామేశ్వర్,మార్కెట్ మాజి చైర్మెన్ పి.సాయన్నముదిరాజ్, మండలమాజి ఎంపీపీ నర్సి ంలు,పలువురు నాయకులు ప్రసంగించారు సమావేశంలో పార్టీ లద్య క్షులు రవెందర్, నాయకులు శంకరయ్యగౌడ్, కలీమొదీనసుబాస్ యాదవ్, స్వప్న సురేష్, సంజీవరెడ్డి సలీం,పస్సి,అశోక్‌ముదిరాజ్,నాగేస్,పలు గ్రామాల నాయకు లు సర్పంచ్‌లు ఎంపిటీసి సభ్యులు కార్యకర్తలకు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డి

## మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించండి

### రామాయంపేట ఎన్నికల ప్రచారంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 27, ప్రభాతవార్త :** సిఎం కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రామాయంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని అన్ని వీధులలో తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి తనను మరొక్కసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎస్‌సి కాలనీలో ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పురవీధులగుండా వివేకానంద సర్కిల్ చేరుకుంది. అక్కడ మహిళలతో కలిసి పద్మాదేవేందర్‌రెడ్డి బతుకమ్మ ఆట ఆడారు. అక్కడినుండి మెదక్ చౌరస్తా వరకు చేరుకొని అక్కడ ప్రచారం రథంనుండి ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఒకసారి మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, సొసైటీ చైర్మన్ బాదె చంద్రం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**వెల్దుర్తి, నవంబర్ 27 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం గొట్టిముక్కుల గ్రామ శివారులో సోమవారం జరిగిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సభకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, వెంకట్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం మండలం నుంచి...**

**కొల్చారం, నవంబర్ 27 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం గొట్టిముక్కుల గ్రామ శివారులో సోమవారం జరిగిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సభకు కొల్చారం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్, పార్టీ నేతలు దేవన్నగారి శేఖర్, పోతిరెడ్డిపల్లి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లినవారిలో పార్టీ నేతలు గోవర్ధన్, మహేశ్వర్‌రెడ్డి, అక్రమ్, జైరాంరెడ్డి, చింతల బాల్‌రాజ్, రూప్లానాయక్, రాంరెడ్డి, సర్పంచి పట్లోరి అనిల్, మురళీధర్ పంతులు, నర్సాగౌడ్, సర్పంచి మోతి పాండు, సర్పంచి సువర్ణ రమేష్, శేఖర్‌రెడ్డి, వసురాం తండా శ్రీనివాస్ నాయక్, ఆగంగౌడ్, మంద నాగయ్య, తాటి సాయిబాబా, అక్కంగారి రవీందర్‌గౌడ్, శేఖర్, మాజీ సర్పంచి ఎశైలం, గడ్డం రాములు, చౌరిగారి నర్సింలు, చౌరిగారి మధు, నింగోళ్ల ఆంజనేయులు, దర్జి రాజు, దేవన్నగారి ప్రశాంత్, మురళీ పంతులు, దోమకొండ సత్యనారాయణ, చౌటకూరి పాపయ్య, బ్యాగరి పెంటయ్య, గొండ కృష్ణ పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన..

### తంప్లూర్‌లో బోర్ వేస్తూ పట్టుబడిన వైనం

**టేక్మాల్, నవంబరు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. తంప్లూర్ గ్రామంలో చాకలివాని కుంటలో అధికార పార్టీ సర్పంచ్, నాయకులు ఇచ్చిన ఒప్పందంలో భాగంగా బోర్ వేస్తుండగా కాంగ్రెస్ పార్టీ అధికారులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఓటర్లను మలుపుకునేందుకుగాను అధికార పార్టీ నాయకులు చేసిన కుట్రలను భగ్నం చేశారు. ఎన్నికల అధికారులు సంఘటన స్థలానికి వచ్చి వేస్తున్న బోర్‌బండిని నిలిపివేసి అక్కడి నుంచి పంపిచారు. కోడ్ ఉల్లంఘిం చిన నాయకులపై కేసులు నమోదు చేస్తారో లేక పట్టుకొని వదిలేస్తారో వేచి చూడాలి.

## పోస్టల్ బ్యాలెట్ రాని ఉద్యోగులకు 30న అవకాశం ఇవ్వాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ హిరాలాల్

**టేక్మాల్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఓటు హక్కు అమూల్యమైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ హిరాలాల్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఊరువాడ దప్పుచప్పుళ్లతో సీటి కొట్టి ఎన్నికల కమిషన్ చెబుతుందన్నారు. ఆ విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందలేదన్నారు.నఎలక్షన్ విధులు నిర్వర్తిస్తున్న చాల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్‌న అందలేదని, వారికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇస్తూ ఆ ఉద్యోగులకు నవంబర్ 30 తేదిన ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరారు.

## నాచగిరి క్షేత్రంలో కార్తీకమాస సందడి

### -స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**వర్గల్, నవంబర్ 27(ప్రభాతవార్త):** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రెండవ యాదాద్రిగా విరాజిల్లుతున్న నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి దేవాల యంలో కార్తీకమాస సందడి నెలకొంది. సోమవారం కార్తీక పౌర్ణమిని పుర స్కరించుకొని భక్తులు నాచగిరి క్షేత్రానికి వచ్చి కార్తీకమాస పుణ్య స్నానాలు అచరించి సుమారు 7వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ తెలిపారు. అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి సన్నిధిలో 220 మంది జంటలు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించినట్లు తెలిపారు.ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యంకలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుధాకర్ గౌడ్, పాండు, నరేందర్, అర్చకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.


నాచగిరి క్షేత్రంలో బారులుతీరిన భక్తులు

# గజ్వేల్‌లో మద్యం పట్టివేత

**గజ్వేల్, నవంబర్ 27 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి చెందిన ఓ అధికార పార్టీ ప్రజాప్రతినిధి వాహనంలో మద్యం తరలిస్తుండడంతో పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద ఎన్నికల అధికారులు, ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అధికార పార్టీ ప్రజాప్రతినిధి టిఎస్36 బి0666 నెంబర్ గల వాహనంలో మూడు లిక్కర్, మూడు బీర్లకాటన్‌ల మద్యం ఎన్నికల అధికారులు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యంను స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాహనదారునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

## ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకుందాం : ఎస్సై

**మనూర్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈ నెల 30న నిర్వహించే శాసన సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా మండల ప్రజలు, నాయకులు తమ వంతు సహకరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ఐ యం అంబ్రయ్య అన్నారు. సోమవారం పోలీసు ఠాణాలో విలేఖరులతో ఎస్ఐ మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, వాటర్ బాటిళ్లు, స్మార్ట్ వాచ్‌లు అనుమతించమన్నారు. వరుస క్రమంలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ అంబ్రయ్య సూచించారు.

## ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఇవ్వాలి

**టిఎస్ యుటిఎఫ్ సంఘం నాయకులు**



సంగారెడ్డిలో ఆర్ఓకు వినతి పత్రం అందచేస్తున్న టిఎస్‌యుటిఎఫ్ బాధ్యులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 27, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించుకునేందుకు ఫారం 12 సమర్పించినా నేటి వరకు బ్యాలెట్ పత్రాలు రాకపోవడంతో సోమవారం టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఆర్ఓకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, నాయకులు ఏడుకొండలు, ఎం సుచరిత మాట్లాడుతూ మెదక్, సిద్దిపేట, హైద్రాబాద్ నియోజకవర్గాల ఆర్‌లతో సంప్రదించి తమ పోస్టల్ బ్యాలెట్‌ను తెప్పించితమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలని అధికారులకు వివరించామన్నారు. నోడల్ అధికారులు, ఆర్ఓ సంగారెడ్డిలకు వివరాలు అందించామన్నారు.

## ప్రజా ఆశీర్వావ సభకు బిఆర్ఎస్ శ్రేణులు

**చౌటకూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** జోగిపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రమైన చౌటకూరు నుంచి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, శివంపేట నుంచి హలీంల ఆధ్వర్యంలో నాయకులు బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ బైక్‌లపై, ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలపై నాయకులు తరలివెళ్లారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



సాయిబాబకు క్షీరాభిషేకం చేస్తున్న మహిళా భక్తులు

**పాపన్నపేట, నవంబరు 27, ప్రభాతవార్త** మండల కేంద్రమైన పాపన్నపేటలో సాయిబాబా మందిరం 14వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఆలయంలో అర్చకులు విశ్వనాథ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో హారతి, పుణ్యాహవచనం, గణపతి పూజ, క్షీరాభిషేకం, సత్యానారాయణ స్వామి వ్రతం పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. సాయిబాబాకు పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో మధ్యాహ్న హారతి అనంతరం ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేశారు. సాయంకాలం హారతి అనంతరం సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చు వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

**-భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ పరిశీలకులు బాలకృష్ణణ్**

**-పాల్గొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 27, ప్రభాతవార్త**

ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చులు, వివరాలను పకడ్బంధీగ నమోదు చేయాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగ జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ పరిశీలకులు బిఆర్ బాలకృష్ణణ్ స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను ఆయన సందర్శించారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లాకు వచ్చిన ప్రత్యేక వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్‌మీనా, బాలాసాహెబ్ బాపూరావు, రాచకొండ అదనపు పోలీస్ కమిష నర్ తరుణ్‌జోషి, డిసిపిలు శబరీష్, జానకి, ఎంసిసి, ఎంపిఎంసి, జిఎస్‌టి, ఇన్‌కంటాక్స్, వాణిజ్యపన్నుల శాఖ, ఎక్సైజ్‌శాఖ, ఎల్‌డిఎం, వ్యయపరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఎన్నికల నిర్వాహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మో డల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) ఎన్నికల్లో అక్రమంగ నగదు పంపిణీ, మద్యం, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు జరగకుండ ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు ఇప్పటి వరకు చేసిన కేసులు, పనులకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేశారు. సి.విజిల్ యాప్ ద్వార ఇప్పుటి వరకు 381 ఫిర్యా దులు రాగ వాటికి సంబంధించి సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలి పారు. కంట్రోల్‌రూమ్, వచ్చె ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను తెలిపారు. ఎలక్ట్రానిక్,ప్రింట్, సోషల్‌మీడియాలో మీడియాలలో ప్రకటనలు డిఎవిపి , డిఐపిఆర్ రేట్లు, ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, సోషల్ మీడియా, ఫేక్ న్యూస్, పెయిడ్ న్యూస్ వివరాలను తెలిపారు. సామాజిక మాద్యమాలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియా సెల్ యాక్టీవ్‌గ పనిచేస్తుందని ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తి వరకు కొన సాగించాలని, వాటికి సంబంధించి ఎప్పటికపుడు రికార్డు చేస్తున్నామని అధికా రులు వివరించారు. స్పెషల్ ఎక్స పెండీచర్ పరిశీలకులు బిఆర్ బాలకృష్ణన్ పేర్కొంటూ అన్ని రకాల నగదు, మద్యం, బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అవస రమైన తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమానిత బ్యాంకు లావాదేవీలు, లక్ష దాటిన ట్రాన్సక్షన్స్ పట్లపరిశీలించాలని బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో గట్టి నిఘా పెంచాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్, అదనపు పోలీ స్ కమిషనర్ తరుణ్‌జోషి, డిసిపి శబరీష్, పిపిటి ద్వారా పరిశీలకులకు వివరించారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**కీసర,నవంబరు27,ప్రభాతవార్తః**

శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సంద ర్భంగా సోమవారం భక్తులతో నిండిపోయింది.నగరం నలుమూలల నుండి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున ఆలయంలో సా మూహిక సత్యనారాయణ వ్రతా లు జరిగాయి.భక్తులు పెద్ద ఎతు_న పాల్గొని దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు.అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ రామలింగేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు చేస్తున్న భక్తులు



మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



చౌటకూరులో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు



# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

**న్యాల్‌కల్, నవంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని గంగ్వార్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు శివలింగానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకం చేసి కార్తీక దీపాలు వెలిగించి శివుడిని దర్శించుకున్నారు. న్యాల్‌కల్ ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

### చౌటకూరులో..

**చౌటకూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** గ్రామం అంతా శివోహం...మంజీరాలో పుణ్యస్నానాలు, ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలతో ఆలయం శివనమస్మరణతో మార్మోగింది. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రమైన చౌటకూరులోని శ్రీ కాశీ అన్నపూర్ణ ఆలయాన్ని రంగు రంగు పూలతో అందంగా అలంకరించగా గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని శవంపేట, కొర్పోల్, సుల్తాన్‌పూర్, ఉప్పర్‌గూడెం, బద్రి గూడెం తదితర గ్రామాల భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి దీపారాధన చేసి ఆలయంలో అర్చకులు సుబ్రహ్మణ్యం వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. శివపార్వతులను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

### ఏడుపాయల్లో కార్తీక దీపోత్సవం

**పాపన్నపేట, నవంబరు 27, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్య క్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని సోమవా రం ఆలయంతో పాటు ఆలయ పరిసరాల్లో కార్తీక దీపోత్స వం కన్నుల పండువగా జరుపుకున్నారు. ఆలయానికి సాయంత్రం ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్య లో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాం గణంలో దీపాలను వెలిగించారు. ఆలయంలో ఆల య కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డిలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దీపాలను వెలిగించి లక్ష దీపోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ పరిసరాల్లో లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహిం చడంతో ఆలయ పరిసరాలను దీపాలతో వెలుగులు చిమ్మాయి.

### అమ్మవారికి పల్లకి సేవ

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. పల్లకి సేవ శివాలయం ముందు నుంచి రాజగోపురం మీదుగా ఆలయం వరకు భజనలు చేస్తూ ఊరేగించారు. ఆలయ పాలక మండలి సభ్యులు వెంకటేశం, చక్రపాణి, సాయిలు, పెంటయ్య, మనోహర్, మోహన్‌రావు, శ్రీనివా స్‌రావు, సిద్దిరాములు, రఘు, నాగభూషణం, ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్‌శర్మ, ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల సంక్షేమం

**ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనలో మంత్రి హరీష్‌రావు**

**జహీరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ముస్లిం మైనార్టీల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 2200 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి ఒక్కటే అని, గతంలో బిజెపిలో ఉన్న వ్యక్తి నేడు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రజలు గమనించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై శీతకన్ను వేసిందని, రాష్ట్రానికి నిధులు విడుదల చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర చైర్మన్లు ఎండి తన్వీర్, వై నరోత్తం, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నాయకులు షేక్ ఫరీద్, సయ్యద్ మోహియోద్దిన్, కుతుబుద్దీన్, నామ రవికిరణ్, జాంగీర్, యూనిస్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్ రావు

## గెలిచిన మూడేళ్లలోనే దుబ్బాకను అభివృద్ధి చేశాను

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు**

**దుబ్బాక, నవంబర్ 27, ప్రభాతవార్త:** గెలిచిన 3ఏండ్లలోనే దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాకలో కొత్త బస్టాండ్, వంద పడకల ఆసుపత్రి, ఐవోసి భవనం, గ్రామలలో డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మిచుకోవడం జరిగిందని ఇలా అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. దుబ్బాక పట్టణంలోని సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు దుబ్బాక శాశన సభ్యునిగా ఎన్నికై నేను 3ఏండ్లు అవుతుందనాన్నరు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు నేను చేసిన పనుల చాల స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న కొత్త బస్టాండ్‌గాని, వంద పడకల ఆసుపత్రిగాని, ఐటిఐ భవనం, ప్రజలు నడుస్తున్నటువంటి రోడ్లుగాని, ఐవోసి భవనం గాని, ఇలా రఘునందన్ రావు ఏమీ పని చేశాడు అని కేసీఆర్, కేటిఆర్ మంత్రి హరీష్ రావు చేప్పవలసిన అవసరం లేదన్నారు. దుబ్బాక దళితులకు దళిత బంధు, డబుల్ బెడ్రూమ్ ఎందుకు ఇవ్వలేదో చేప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, ఎస్ఎన్ చారి విబిషన్ రెడ్డి, రమేష్ రెడ్డి, హరిగె కృష్ణ, గోపారి యదగిరి, తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి

**-జిల్లాలో నేటి సాయంత్రం నుంచి 144 సెక్షన్ అమలు**

**-జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి**

**వికారాబాద్,నవంబర్ 27, ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు సైతం అధికారులకు సహ కరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్ట ర్ సి.నారాయణరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నిక ల నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కా ర్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం సాయం త్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారం ముగు స్తుందని, ఆయా పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని సాయంత్రం 5 గంటల తర్వాత చేయరాదని సూచించారు. జిల్లాలో 1133 పోలింగ్ బూతులకు సంబంధిం చిన డిస్టిబ్యూషన్ సామాగ్రిని 29 సాయంత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఐడీ కార్డులను ఇవ్వడంతో పాటు పోలింగ్ సా మాగ్రిని ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 125 శాతం ఈవీఎం లు అందుబాటులో ఉంచడం జరిగిందని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగిం చే ఈవీఎం యంత్రాలు కొత్త వాటిని వినియోగి స్తున్నట్లు తెలిపారు. ఈవీఎం లు ఏవైన మొరా యించినట్లైతో కేవలం 15 నిమిషాల వ్యవధిలో పరిష్కరించే దిశగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. మాక్ పోలింగ్ 30 వ తేదీ ఉదయం 5.30 గంటలకు ప్రారం భం అవుతుందని, 50 ఓట్లు వేసి ఈవీఎం యంత్రాలను చెక్ చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం మాక్ పోలింగ్ ఫలితా లను అన్నింటిని డిలీట్ చేసి ఉదయం 7 గంట లకు నిజమైన పోలింగ్ ప్రారంభం అవుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఓటర్లకు 95 శాతం ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిం దని పేర్కొన్నారు. ఓటరుకు స్లిప్పులతో పాటు ఓటర్ గౌడ్, సి-విజిల్ యాప్‌కు సంబంధించి కర పత్రాలను ఇచ్చినట్లు తెలిపారు. పోలింగ్ బూతులోకి ఓటు వేసేందుకు వచ్చే ఓటరు మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ధరించి రాకూడదని సూచించారు. ఓటరు స్లిప్ తో పాటు ఆధార్‌కార్డు,రేషన్ కార్డు, భూమి పాస్‌బుక్, బ్యాంకు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు వంటి 13 రకాల ఐడీ ప్రూఫ్‌లకు సంబంధించి ఏదైన ఒక కార్డు చూపించి ఓటు వేయాల్సి ఉం టుందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గాల వారి గా ఫ్లైయింగ్ స్కాడ్ సంఖ్యను రెండింతలు చేసి నట్లు ఆయన పేర్కొన్నారు. 29, 30 తేదీలలో ప్రకటనలు ఇవ్వదలిచిన అభ్యర్థులు ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుం దన్నారు. ప్రిం ట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో డిబేట్స్, చర్చలు, ఇంటర్వ్యూలు చేయరాదని,గెలుపు, ఓటమి లపై విశ్లేషణాత్మక కథనాలు సైతం నిషేధం వి ధించినట్లు తెలిపారు. పోలింగ్ రోజు అభ్యర్థు లు, రాజకీయ పార్టీల వారు ఓటర్లను తరలిం చరాదని, వికలాంగులు, వృద్ధుల కోసం పోలిం గ్ స్టేషన్ పరిధిలో వాహనాలను సైతం సిద్ధం గా ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ఏవైన ఇబ్బం దులు తలెత్తితే 1950 టోల్ ఫ్రీ నెంబ ర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 28 సా యంత్రం 5 గంటల నుంచి 30 తేదీ వరకు 72 గంటల పాటు 144 సెక్షన్ అమల్లో ఉం టుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 2,500 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నా రు. 84 రూట్‌లను తాము ఎంపిక చేసుకోవడం జరిగిందని, ప్రతి రూట్‌లో పోలీసు అధికారితో పాటు ఆర్మ్‌డ్ పోలీసులు, సెంట్రల్ ఫోర్స్, సీఆ ర్‌పీఎఫ్ పోలీసు సిబ్బంది ఉంటారని అన్నారు. ఇప్పటికే 6 కంపెనీల పోలీసు బలగాలు వచ్చా యని, మరో 6 కంపెనీల బలగాలు రానున్నట్లు తెలిపారు. తమ వద్ద వెయ్యి మంది పోలీసు సి బ్బంది ఉండగా, మరో వెయ్యి సిబ్బంది రాను న్నారని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో భాగం గా ఇప్పటి వరకు 4,15 కోట్ల నగదు, 4 వేల లీటర్ల లిక్కర్, 45 తౌలాల బంగారు ఆభర ణాలు సీజ్ చేసినట్లు వివరించారు. మంగళవా రం సాయంత్రం 5 గంటల తర్వాత ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన స్థానికేతరులు ఇక్కడి నుంచి వెళ్ళిపోవాల్సి ఉం టుందని, ఇందులో భాగంగా లాడ్జులు, హోటళ్లలో తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.



కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గెకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తదితరులు

## కాంగ్రెస్ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గెకు ఘన స్వాగతం

**నర్సాపూర్, నవంబర్ 27.ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గె శివ్వంపేట మండలం లోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు విచ్చేసినందున అక్కడ మల్లికార్జున ఖర్గెకు ఘన స్వాగతం లబించింది. ఈ మేరకు నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, శివ్వంపేట కాంగ్రెస్ యువ నాయకులు నవీపన్‌గుప్త తదితర కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గె కు పుష్పగుచ్చాలతో. శాలూవాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాగ్రెస్ విజయభేరి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు హెల్త్ కార్డులు



ముస్లిం మైనార్టీలకు హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి

**జహీరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలకు బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెల్త్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జంగం గోపి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నట్లు గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీలలో పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే ప్రయివేటు ధవఖానాలకు పోయి చికిత్స చేసుకుందుకు డబ్బులు ఉండవని, అందుకు వారికి హెల్త్ కార్డులు అందించడం జరిగిందన్నారు. హెల్త్ కార్డుతో క్యాన్సర్ వ్యాధి మినహాయించి అన్ని వ్యాధులకు ఉచితంగా చికిత్స అందుకునే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గానికి మంత్రి హరీష్‌రావు చేస్తున్న అన్యాయంపై మండిపడ్డారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే... ఐదేళ్లు గోసపడుతాం

**-మహేశ్వరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, నవంబర్ 27 (ప్రభాతవార్త) :**

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓటేస్తే ఐదేళ్లు గోసపడుతామని మంత్రి,మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జల్‌పల్లి రోడ్‌షోలో పాల్గొన్నారు. మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి ఘనస్వాగతం పలికారు. ప్రచారంలో ఆమె ఓటర్లకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా దుతూ... జల్‌పల్లి మున్సిపాలిటి అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ ప్రాంతంపై ప్రత్యేక అభిమానం ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి కోట్లాది నిధులు కేటాయించారన్నారు. మరింత అభివృద్ధి జరగాలం టే కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి..మీ ఆడబిడ్డగా అండగా ఉంటానని తెలిపారు. ఈ ప్రాంతంలో ఐటి హబ్ ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించారు. ఐటి కంపెనీల రాకతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, కాంగ్రెస్, బిజెపిల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఆమె అన్నారు. తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రం లో అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఆశీర్వదించి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కాలువలో పడి యువకుడి మృతి

**నర్సాపూర్, నవంబర్ 27.ప్రభాతవార్త** ప్రమాదవశాత్తున కాళేశ్వరం కాలువలో పడి ఒక యువకుడు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు స్థానిక ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకా రం ఇలా వున్నాయి.. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ మీరాకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు కలరని తెలిపారు. కాగా రెండవ కుమారుడు షేక్ మహమూద్ (25) ఈనెల 23 న సాయంత్రం 4 గంటలకు సమీపంలో ఉన్న కాళేశ్వరం కాలువలో చేపలు పట్టడానికి వెళుతున్నట్లు ఇంటిలో చెప్పివెళ్ళాడని తెలిపారు. ఎంత సేపటికి ఇంటికి రాకపోయే సరికి కకుంభ సభ్యులందరు కాళేశ్వ రం కాలు వ పరిపరాల్లో కాలువలో ఎంత వెదికినా అచూకి దొరకలే దని అన్నారు. అయితే సోమవారం ఉదయం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒకరు పోన్ చేసి కాజిపేట శివారులోని కాళేశ్వరం కాలువలో వెల్లకిలా పడి ఉన్న మహమూద్ శవాన్ని చూశాడని తెలిపారు. ఈసమాచారాన్ని కుటుంభ సభ్యులకు తెలియజేయగా కుటుంబీకులు వచ్చి చూడగా తన కుమారుడి శవమేనని తండ్రి గుర్తించారు. ప్రమాద వశాత్తున కాళేశ్వరం కాలువలో పడి షేక్ మహమూద్ మృతి చెందిన ట్లు తెలిపారు. మృతుడి తండ్రి షేక్ మీరా పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## మద్యం నిల్వపై పోలీసుల దాడులు

**-76వేల 500 లీట్ల మద్యం స్వాధీనం**

**సంగారెడ్డి టౌన్, నవంబరు 27, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం నిల్వ చేసిన ప్రాంతాలపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఆక్రమంగా దాచిన మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో భాగంగా ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామానికి చెందిన బోయిని శంకర్ ప్రభుత్వ అనుమతులు లేకుండా తన ఇంట్లో ఇంపీరియల్ బ్లూ 96 బాటిళ్లు, రాయల్ స్టాగ్ 92 బాటిళ్లు, రాయికోడ్ మండంలోని సిరూర్ గ్రామానికి చెందిన మహ్మద్ ముస్తకర్ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా గుడ్ డే ప్రిస్టేజ్ 96 బాటిళ్లు, రాయల్ స్టాగ్ 19 బాటిళ్లు, ఆఫీసర్ చాయిస్ 15 బాటిళ్లు, ఇంపీరియల్ బ్లూ 7బాటిళ్లు దాచి ఉంచగా స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమంగా దాచిన మద్యాం బాటిళ్లతో పాటు మద్యం దాచిన బాధితులకను అదుపులోకి తీసుకున్నామన్నారు.

## అల్లాదుర్గం చౌరస్తాలో మద్యం పట్టివేత



అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో మద్యం పట్టుకున్న ఎస్ఎస్‌టి బృందం

**అల్లాదుర్గం, నవంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో సోమవారం అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్‌ను అనుసరించి ఎస్ఎస్‌టి-5 బృంధం బాధ్యులు వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అటుగా వచ్చిన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం పోతుల బొగుడ గ్రామానికి చెందిన టిఎస్ 07 కెసి 2111 కారును తనిఖీ చేయగా కారులో భారీగా మద్యం బాటిల్లు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో తరలిస్తున్న 43 వేల 2 వందల విలువ గల 240 మద్యం సీసాలను పట్టుకున్నట్లు సర్వే లైన్ అధికారి గోవర్ధన్‌రెడి పేర్కొన్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కారు డ్రైవర్ అనిల్‌ను అల్లాదుర్గం పోలీసు ఠాణాలో అప్పగించామన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ నేతలు

**కొండాపూర్, నవంబరు 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా డిగ్రీ కళాశాలలో సోమవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొన్న ప్రజా ఆశీర్వాద సభకు మం డలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్తో మండల పార్టీ అధ్యక్షులు ఎం విఠల్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

## నేడు జహీరాబాద్‌లో ప్రియాంక గాంధీ రోడ్ షో

**జహీరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని ఈ నెల 28వ తారీఖున నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో నిర్వహించే రోడ్ షోలో కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంక గాంధీ పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పట్టణంలో రోడ్ షో ఉంటుం దన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రోడ్ షోను విజయవంతం చేయాలని చంద్రశేఖర్ వినతి చేశారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 27, ప్రభాతవార్త**

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు ఖచ్చితంగ పాటిం చాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికా రి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్ని కల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచతప్పకుండ పాటించాలని సూచించారు. ఎన్నికల నిర్వాహణలో భాగంగ వివిధ రాజకీయ పార్టీలు తాము చేస్తున్న బహిరంగ సభలు, ఎస్ఎంఎస్ ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం 48గంటల వ్యవధిలో భాగంగ ఈ నెల 28వ తేదీన సాయంత్రం 5గంటలకు ప్రచారాలను ముగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.